ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

అనుమసముద్రంపేట: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇంటి ముంగిటే 11 రకాల ప్రభుత్వ సేవలను ఉచితంగా అందజేస్తోందని ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణకుమారి, ట్రెయినీ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. ఏఎస్‌పేట మండలం రాజవోలులో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొని ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాగా జగనన్న కాలనీలో నివేశ న స్థలాలు కేటాయించాలని పలువురు గ్రామస్తులు కోరగా, ఆర్డీఓ స్పందించి వీఆర్వో చిన్నక్కను పిలిచి వెంటనే అర్హులైన వారందరికీ స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం రాజవోలు సచివాలయాన్ని తనిఖీ చేశారు. తహసీల్దార్ రమణరావు, ఎంపీడీఓ భాస్క ర్, ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వెంకటరమేష్ రెడ్డి, సర్పంచ్ నరసయ్య పాల్గొన్నారు.

సంగం: అన్నారెడ్డిపాళెం సచివాలయంలో సర్పంచ్ శేషమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ గోపి పాల్గొని లబ్ధిదారులకు 1352 సర్టిఫికెట్లు అందజేశారు.

చేజర్ల: చేజర్లలోని సచివాలయంలో ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ పూనూరు బాలంగాధర్‌రెడ్డి సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఉడతా పుల్లయ్య, బోడిపాడు ఉపసర్పంచ్ రత్నారెడ్డి, ఎంఈఓ–2 మస్తానయ్యయాదవ్, ఆర్‌ఐ సుమతి, ఈఓపీఆర్డీ రామయ్య, ఏపీఎం చీర్ల సుజన పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

రేవూరులో ఎంపీడీఓ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలను అందజేశారు. తహసీల్దార్ ప్రదీప్, జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైస్ ఎంపీపీ పీ శ్రీనివాసులు, సర్పంచ్ ఏ బుజ్జమ్మ, బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ పీ నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నాగిరెడ్డి, సుజాతమ్మ, నాయకులు పీ రవి, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: వెన్నవాడలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మండలంలో 10వేలకుపైగా ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు 845 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఏఓ శ్రీనివాసులు, ఎంపీటీసీ ప్రమీల, వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, ప్రసాద్‌నాయుడు, లింగయ్య, శ్రీనివాసులు నాయుడు, దొరస్వామినాయుడు, శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో జగనన్న సురక్ష ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దారు ఆనంద రావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్ ఖాన్, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవరెడ్డి, ఎంపీటీసీ నాయుడు హజరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



ఏఎస్‌పేటలో మాట్లాడుతున్న ఆర్డీఓ కరుణకుమారి

జగనన్న సురక్షలో సమస్యలు పరిష్కారం

ఉదయగిరి: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవచ్చని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. పట్టణంలోని సచివాలయం –3 లో సర్పంచ్ పీ సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ మల్లికార్జునరావు, డీటీ శ్యామ్, ఈఓపీఆర్డీ నరసయ్య, ఎంపీటీసీ పెదమస్తాని, వైస్ఎంపీపీ ఎం శాంతి, వైఎస్సార్‌సీపీ నాయకులు మట్ల రామయ్య, లక్ష్మయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: గొట్టిగుండాలలో తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఎంపీటీసీ వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ కొండలరావు పాల్గొన్నారు.

వరికుంటపాడు: స్థానిక సచివాలయ ఆవరణలో సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ రావిళ్ల నాంగేంద్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆంద్రా బాలగురవారెడ్డి, వైస్ఎంపీపీ దేవనబోయిన మధు లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ విజయభాస్కర రావు, వీఆర్వో శేషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సికిందర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలిగిరి: కృష్ణారెడ్డిపాళెంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రి రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు 870 ధ్రువీకరణపత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటంరవీంద్రారెడ్డి, సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ, ఎంపీడీఓ ఆర్వీ కళాధర్‌రావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, స్థానిక నాయకులు ఎస్ యాదగిరి, లక్ష్మీనారాయణరెడ్డి, మనోహర్, వెంగళ్‌రెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

ఉదయగిరి(వింజమూరు): పట్టణంలోని సచివాలయం –5లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, వైస్ఎంపీపీ ఆనంగి రమణయ్య, సర్పంచ్ ఎస్ సుజన, ఉపసర్పంచ్ ఎం విజయలక్ష్మి, తహసీల్దార్ రవీంద్రబాబు, ఎంపీడీఓ రాజేష్‌బాబు పాల్గొన్నారు.

దుత్తలూరు: వెంకటంపేట సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువీకరణపత్రాలను అందజేశారు. వెంకటంపేట, పాపంపల్లి సర్పంచ్‌లు సుజాత, ఆదిలక్ష్మి, ఎంపీటీసీ ఎస్తేరమ్మ, నాయకులు వాసుదేవరెడ్డి, సచివాలయ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, అంకమ్మ, తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయి ప్రసాద్, ఏఓ వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



ఉదయగిరిలో..



ఆత్మకూరురూరల్: వెన్నావాడలో..



కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాళెంలో..



వరికుంటపాడులో..



కొండాపురం మండలం గొట్టిగుండాలలో..



చేజర్లలో..



దుత్తలూరు మండలం వెంకటంపేటలో..



అనంతసాగరం మండలం రేవూరులో..



సంగం మండలం అన్నారెడ్డిపాళెంలో..



మర్రిపాడు మండలంలో..

క్లుప్తంగా

మొహర్రం వేడుకలకు నగదు విరాళం



చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి

సంగం: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండాదిబ్బకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం కలిశారు. జెండాదిబ్బలో నిర్వహించనున్న మొహర్రం వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొహర్రం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం అన్నప్రసాద వితరణకు రూ.25వేలు చెక్కు విరాళంగా అందజేశారు. జెండాదిబ్బ ఉపసర్పంచ్ నరేష్, మైనార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్ షేక్ బాబు, కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, షాను, తదితరులు ఉన్నారు.

కలాం సేవలు ఎనలేనివి



ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం చిన్నమాచనూరు ఎంపీపీఎస్ పాఠశాలలో దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కలాం చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి కలాం అందించిన సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.

చేజర్ల(సోమశిల): అనంతసాగరం మండలం చిలకలమర్రి జెడ్పీ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సురేష్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



సంగం: రొట్టెల పండగ సందర్భంగా ఏఎస్‌పేట దర్గాకు వెళ్లే యాత్రికులను దృష్టిలో ఉంచుకుని సంగం ఆనకట్ట వద్ద జేఈ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. యాత్రికులు ఆనకట్ట వద్దకు వచ్చే అవకాశం ఉండడంతో పెన్నా నదిలోకి ఎవరూ దిగరాదని, నీటి మడుగుల్లో స్నానం చేయడం, ఈత కొట్టడం ప్రాణాపాయమని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు




ఆత్మకూరురూరల్: దేపూరు ప్రభుత్వ పాఠశాలలోని 65 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన నాయుడు భాస్కర్‌నాయుడు, పెంచలనాయుడు సోదరులు గురువారం రూ.1500 చొప్పున ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థుల మౌలిక అవసరాల కోసం నగదును అందజేసినట్లు వారు తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కొల్లా ఆదిశేషయ్య, పీ వెంకటేశ్వర్లు, దొడ్ల సుమన్, తిరుపతి, సురేంద్రనాయుడు పాల్గొన్నారు.

పెంచలస్వామి ఆరాధన

ఆత్మకూరురూరల్: దేపూరులో హనుమాన్ భక్త పెంచలస్వామి 33వ ఆరాధన ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిమలూరు రోడ్డు కూడలిలో ఉన్న పెంచలస్వామి మందిరంతో పాటు సాయిబాబా, వెంకయ్యస్వామి, ఆంజనేయస్వామి, రామమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రావిళ్ల వెంకటేశ్వర్లు, నిర్వాహకులు నాయుడు భాస్కర్‌నాయుడు, నాయుడు పెంచలనాయుడు, స్థానిక నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, దొడ్ల సుమన్, కొల్లా ఆదిశేషయ్య, తూమాటి తిరుపతి, రావిళ్ల ఆదిశేషయ్య, ఆంద్రా సుబ్బారెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ



ఉదయగిరి: పుల్లాయపల్లి ప్రాథమికోన్నత, బోడబండ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు పుల్లాయపల్లికి చెందిన విశ్రాంత హెచ్‌ఎం కేవీ రత్నం గురువారం విద్యాసామగ్రిని వితరణ చేశారు. ఎంఈఓలు షేక్ మస్తాన్‌వలి, తోట శ్రీనివాసరావు చేతుల మీదుగా నవోదయ స్టడీ మెటీరియల్, గుర్తింపుకార్డులు, తదితరాలు పంపిణీ చేశారు. విశ్రాంత హెచ్‌ఎంను ఎంఈఓలు, గ్రామస్తులు అభినందించారు. హెచ్‌ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు ఖాదర్‌బాషా, ప్రశాంతి, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

ఆత్మకూరు: పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి జెండా చెట్టు దర్గా వద్ద మొహర్రం వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత పీర్లను కొలువుదీర్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులు పీర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సహకారంతో మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదానం చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ కేవీ శ్రావణ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య అన్నదానాన్ని ప్రారంభించారు. స్థానిక నాయకులు షేక్ రిజ్వాన్, సందానీ, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు, మర్రిపాడు మండలాల్లో మొహర్రం వేడుకలను కోలాహలంగా నిర్వహించారు. ఆత్మకూరు మండలం కరటంపాడు, మహిమలూరు, నాగులపాడు, దేపూరు, అప్పారావుపాళెం, వాశిలి, బోయలచిరివెళ్ల, మర్రిపాడు మండలం నందవరం, మర్రిపాడు, తిక్కవరం, అల్లంపాడు, పడమటినాయుడుపల్లి, పెగళ్లపాడు, కృష్ణాపురం, సింగనపల్లి, తదితర గ్రామాల్లో పీర్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవాలు నిర్వహించారు.



కరటంపాడులో అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న భక్తులు

అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలి

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఆయన మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని తన నివాసంలో వివిధ మండలాలకు చెందిన పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి అభివృద్ధి పనుల కోసం రూ.60లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో ప్రజలకు అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డిని ఆర్‌అండ్‌బీ అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రామచంద్రప్రసాద్, డీఈ చక్రధర బాబు, ఏఈ భరతకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కల్లూరి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

రైతుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట

ఆత్మకూరు: భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వ్యవసాయ పరికరాలతో పాటు ఎరువులు, పురుగు మందులను సబ్సిడీపై అందజేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ బస్టాండ్ సమీపంలో పీఎం నరేంద్రమోదీ కిసాన్ సమ్మాన్ నిధి విడుదల, కిసాన్ సమృద్ధి కేంద్రాలు జాతికి అంకితం చేసే కార్యక్రమం లైవ్‌ను గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం రైతులకు యూరియా గోల్డ్, సల్ఫర్ కోటెడ్ యూరియా, తదితర ఎరువులను సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. ఆత్మకూరు ఏడీఏ దేవసేన, ఏఓ కిషోర్, బీజేపీ నాయకులు కాలం బుజ్జిరెడ్డి, కుదుముల సుధాకర్‌రెడ్డి, సీహెచ్ వెంకట రమణయ్య నాయుడు పాల్గొన్నారు.

సంగం :దువ్వూరు సచివాలయం, పీఏసీఎస్ కార్యాలయాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల లైవ్‌ను ప్రదర్శించారు. బీజేపీ కిసాన్ మోర్చ జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, ఏఓ శ్రీహరి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాకు విజయలక్ష్మి, ఐఎఫ్‌సీఓ డీలర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉదయగిరి: గండిపాళెంలోని ఏపీ బాలుర గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీజీటీ హిందీ గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం జీ మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94416 01085 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆర్డీఓకు వినతి

ఆత్మకూరు: నకిలీ కుల సంఘాల నాయకులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిధిలోని ఎరుకలసానినగర్‌వాసులు కోరారు. ఈ మేరకు ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చొరవతో ఎరుకలసానినగర్‌లో నివాసం ఉంటున్న 300 మంది పాముల కులస్తులకు ఎస్టీ కుల ధ్రువీకరణపత్రాలు అందజేశారని తెలిపారు. వాటిని బోగస్ సర్టిఫికెట్లుగా పేర్కొంటూ నెల్లూరుకు కొందరు నకిలీ కుల సంఘాల నాయకులు ఆత్మకూరు అధికారులకు వినతి పత్రాలు అందజేయడం బాధాకరమన్నారు. వాటిని తమ సంఘ నాయకులు ఖండించారని తెలిపారు. తిరుపతయ్య, గురునాథం, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలి

ఆత్మకూరు: పొదుపు సంఘాల సభ్యులు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆత్మకూరులోని వైకేపీ కార్యాలయంలో పొదుపు సంఘాల సభ్యులకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణలో భాగంగా తొలి రోజు ఆర్థిక క్రమశిక్షణ, నగదు పొదుపు, నగదు సద్వినియోగం, ఆర్థికాభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిరు వ్యాపారాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఏపీఎం బీ వెంకమ్మ, వీఓఏల, వీఓబీలు, తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ఆత్మకూరు: బట్టేపాడుకు చెందిన 19 ఏళ్ల యువతి అదృశ్యంపై తల్లిదండ్రులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 25న రాత్రి ఇంటి నుంచి అదృశ్యమైందని, బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించిన కనిపించలేదని ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాలరావు తెలిపారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడండి



దర్గాలో ఏర్పాట్లపై వక్ఫ్‌బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుసముద్రంపేట: నెల్లూరులో జరిగే రొట్టెల పండగకు వచ్చే భక్తులు ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను సందర్శించుకునేందుకు వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఏఎస్‌పేట దర్గాలో ఏర్పాట్లపై ఈఓ హుస్సేన్, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమీక్షించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశ నలుమూలల నుంచి భక్తులు ఏఎస్‌పేటలోని దర్గా సందర్శనకు వచ్చే అవకాశం ఉన్నందున దర్గా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అవసరమైన వసతులు, నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున పారిశుధ్య లోపం లేకుండా చూడాలన్నారు. దూరప్రాంత భక్తుల బస ఏర్పాట్లకు ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి గొడవలు జరగకుండా చూడాలన్నారు. దర్గా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించాలని సూచించారు. భక్తులు ప్రశాంతంగా దర్గాను సందర్శించుకునేలా బారికేడ్లు ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ అధికారులు ఎక్కువ బస్సులు నడిపే విధంగా చూడాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాలు సజావుగా జరిగేలా అందరూ సమష్టిగా పనిచేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జిలానీ, హరికృష్ణారెడ్డి, షకీల్, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు గడప గడపకు మన ప్రభుత్వం

ఆత్మకూరు: పట్టణంలోని 17, 19, 20 వార్డుల సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్ర, శనివారాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదిశేషయ్య, వైస్‌చైర్మన్ కేవీ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వంపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో వలంటీర్లు గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరా రు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ స్వరూపరాణి, నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, నందవరం ప్రతాప్, తోడేటి మణి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొండాపురంలో

కొండాపురం: మండలంలోని వెలిగండ్ల పంచాయతీలో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం ఉదయం 10 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్ గురువారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆటో బోల్తా-డ్రైవర్‌కు గాయాలు

వరికుంటపాడు: వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన వరికుంటపాడులోని కోల్డ్ స్టోరేజీ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు..దుత్తలూరు మండలం నందిపాడుకు చెందిన భోగ్యం కోటయ్య తన ఆటోలో అనారోగ్యంతో ఉన్న ఓ వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రకాశం జిల్లా పామూరుకు తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో కోల్డ్ స్టోరేజీ సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న గుంతను తప్పించబోగా ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కోటయ్యకు ఎడమ చేయి, కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తి క్షేమంగా బయటపడ్డాడు. సమాచారం అందుకున్న ఎస్సై విజయ్‌శ్రీనివాస్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని జాతీయ రహదారి అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ప్రకాశం జిల్లా పామూరుకు తరలించారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై విజయ్‌శ్రీనివాస్

ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కూల్ బస్సు

- విద్యార్థులకు త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆత్మకూరురూరల్: మండలంలోని పడకండ్ల వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను వింజమూరుకు చెందిన శ్రీచైతన్య స్కూల్ బస్సు గురువారం అదుపుతప్పి ఢీకొంది. ఈ ఘటనలో బస్సులోని విద్యార్థులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల మేరకు..వింజమూరుకు చెందిన శ్రీచైతన్య స్కూల్ బస్సు ఆత్మకూరు మండలంలోని గండ్లవీడు, పడకండ్ల, బొటికర్లపాడు, తదితర గ్రామాలకు చెందిన 30 మంది విద్యార్థులను తీసుకుని పాఠశాలకు వెళ్తూ పడకండ్లకు చెందిన చెంచురామయ్య ట్రాక్టర్‌ను అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ముందు భాగం, స్కూల్ వ్యాన్ ముందు భాగం దెబ్బతిన్నాయి. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో నష్టపరిహారం కోసం గ్రామస్తులు చర్చలు జరిపినా స్పందించలేదు. దీంతో ట్రాక్టర్ యజమాని ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



స్కూల్ వ్యాన్ ఢీకొనడంతో దెబ్బతిన్న ట్రాక్టర్

పది మోటార్ల చోరీ

జలదంకి: మండలంలోని చినక్రాక సమీపంలో కావలి కాలువపై రైతులు ఏర్పాటు చేసుకున్న పది మోటార్లు, వాటికి సంబంధించిన వైర్లు బుధవారం అర్ధరాత్రి చోరీకి గురయ్యాయి. కావలి కాలువ సమీపంలో పొలాలు కలిగిన రైతులు గొర్రిపాటి యలమందారెడ్డి, దేవరపల్లి విజయభాస్కర్‌రెడ్డి, చల్లా హనుమారెడ్డి, అమాసాల మధు, రావూరి సుబ్బారెడ్డి, సూరం నారాయణరెడ్డి, పులి మాల్యాద్రి, తదితరులు సాగునీటి కోసం కాలువపై మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. గురువారం ఉదయం పొలాల వద్దకు వెళ్లి చూడగా మోటార్లతో పాటు వైర్లు కనిపించలేదు. దీంతో జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివాసీలకు రక్షణ కల్పించాలి

ఆత్మకూరు: మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని రాష్ట్రీయ ఆదివాసీ ఏక్తా పరిషత్ కార్యదర్శి నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో ఏకలవ్య కాలనీవాసులతో కలిసి గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మణిపూర్‌లో శాంతి కమిటీలను ఏర్పాటు చేసి అల్లరిమూకలను కంట్రోల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సంఘాల ఐక్యవేదిక, ఎరుకల, ఏకలవ్య సంక్షేమ సంఘాలకు చెందిన నాయకులు తిరుపతయ్య, గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు విస్తృత సేవలు

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు వైఎస్సార్ పశునష్ట పరిహారంతో పాటు పలు రకాల పశువైద్యసేవలను అందిస్తున్నామని కావలి పశుసంవర్ధక శాఖ డీడీ రమేష్‌నాయక్ పేర్కొన్నారు. మర్రిపాడులోని ఏరియా పశువైద్యశాల, తిక్కవరంలోని పశువైద్యశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం మర్రిపాడు ఏడీ డాక్టర్ గురుదేవితో కలిసి పశుసంవర్ధక శాఖ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో వచ్చే బ్రూసెల్లా వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామన్నారు. వైఎస్సార్ పశునష్ట పరిహారం కింద నాటు పశువులకు రూ.15వేలు, హైబ్రీడ్ పశువులకు రూ.35వేలు చొప్పున ప్రభుత్వం పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. సాంకేతిక కారణాలతో ఐదు శాతం మంది రైతులకు పరిహారం అందలేదని, సరైన పత్రాలతో మళ్లీ దరఖాస్తు చేసుకుంటే లబ్ధి చేకూరుస్తామని తెలిపారు.

నవోదయలో జన్‌భాగీదారి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం కృష్ణాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో జన్‌భాగీదారి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యాలయం నుంచి కృష్ణాపురం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నవోదయలో నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రారంభించి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ ప్రధానమంత్రి శ్రీ స్కూల్ పథకం కింద కృష్ణాపురం నవోదయ విద్యాలయాన్ని ఎంపిక చేసిందని చెప్పారు. అందులో భాగంగా కథలు చెప్పడం, చిత్రలేఖనం, ఆటల పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్లు, స్వచ్ఛ పక్వాడ, జీ–20 అంశంపై ఉపన్యాసాలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.